వలంటీర్లపై చంద్రబాబు సవతి తల్లి ప్రేమ

- రోడ్లు, భవనాలశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ తుని అభ్యర్థి దాడిశెట్టి రాజా
- గోపాలపట్నంలో ఎంపీ అభ్యర్థి చలమల శెట్టి సునీల్‌తో కలిసి ఎన్నికల ప్రచారం

తొండంగి: ప్రజలకు నిస్వార్థంగా సేవలందించే గ్రామ వలంటీర్లను ఒకప్పుడు గోనె సంచులు మోసేవారు, తీవ్రవాదులని విమర్శించిన చంద్రబాబునాయుడు ఇప్పుడు స్వరం మార్చి వలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామంటూ సవతితల్లి ప్రేమను చూపిస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ తుని ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా అన్నారు. తొండంగి మండలం గోపాలపట్నంలో వైఎస్సార్ సీపీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌తో కలిసి బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఎస్సీపేటలో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని బీసీ కాలనీ, పాతఊరు, ఎస్సీకాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి ముంగిటకే అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.2.7 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చారన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన గ్రామ వలంటీర్ వ్యవస్థపై గతంలో చంద్రబాబు అవాకులు చవాకులు మాట్లాడారన్నారు. వలంటీర్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించారన్నారు. వలంటీర్ల సేవలను నిలుపుదల చేయించి పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. పలువురు వృద్ధుల చావుకు పరోక్షంగా చంద్రబాబు కారణమయ్యారని, ఈ వ్యవహారంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వలంటీర్లపై చంద్రబాబు స్వరం మార్చారన్నారు. బాబు హామీలను గ్రామ వలంటీర్లు, ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పురుషోత్తం గంగాభవానీ, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొయ్యా మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు తదితరులు పాల్గొన్నారు.


గోపాలపట్నంలో పార్టీలో చేరిన వారితో మంత్రి రాజా, చలమలశెట్టి సునీల్


ఎస్.అన్నవరంలో పార్టీలో చేరిన వారితో మంత్రి దాడిశెట్టి రాజా

వైఎస్సార్ సీపీలో 300 మంది చేరిక

మండలంలోని గోపాలపట్నం మాజీ సర్పంచ్ కటకం ఈశ్వరరావు, పెదపాటి రమేష్, ఉంద్రాసపు నాగమణితో పాటు మరో 300 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ బద్ది నూకరాజు, పార్టీ నాయకులు అంగుళూరి సుశీలరాణి, దడాల విజయ్, ఆరుమిల్లి ఏసుబాబు, సర్పంచ్ కటకం శివ, ఎంపీటీసీ గునిమానికల ఏసుబాబు, మాజీ సర్పంచ్ యడ్ల భద్రరావు తదితరులు పాల్గొన్నారు.


గోపాలపట్నంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చలమలశెట్టి సునీల్, దాడిశెట్టి రాజా

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

తుని: ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని మండలం ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం తొండంగి మండలం ఎ.కొత్తపల్లికి చెందిన 20 మంది సర్పంచ్ బెక్కం చంద్రగిరి, కోటనందూరు మండలం బొద్దవరానికి చెందిన 40 మంది టీడీపీ కార్యకర్తలు సర్పంచ్ శివలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి దాడిశెట్టి రాజా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. కోటనందూరు ఎంపీపీ లగుడు శ్రీను, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సుబ్బారావు
- శృంగవరంలో ఎన్నికల ప్రచారం

రౌతులపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని శృంగవరంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం అందించిన వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలందరికీ సుపరిపాలన అందించారన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను, ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు, జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, పార్టీ నేత వాసిరెడ్డి జమీలు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, సర్పంచ్ వులుగు ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యుడు గాది రాజుబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు యామన సురేష్‌బాబు, గాది నాగన్నదొర, గాది శ్రీను పాల్గొన్నారు.


శృంగవరం ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల సుబ్బారావు


పోతులూరులో పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న సుబ్బారావు

వైఎస్సార్ సీపీలో 300 మంది చేరిక

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని పోతులూరు గ్రామానికి చెందిన 300 మంది టీడీపీ కార్యకర్తలు బుధవారం ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ నాయకులు రేఖా కృష్ణార్జునుడు, రేఖా అప్పారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణం పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు కుడుపూడి భరత్, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గుడాల రామకృష్ణ, పార్టీ మండల కన్వీనర్ రామిశెట్టి నాని, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్, జేసీఎస్ మండల కన్వీనర్ గొల్లపల్లి దొరబాబు, సర్పంచ్ బొండి రాంబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం


పార్టీలో చేరిన వారితో తోట నరసింహం


వీరవరంలో తోట నరసింహాన్ని కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు

కిర్లంపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం అన్నారు. భూపాలపట్నం గ్రామానికి చెందిన పలువురు దళిత నాయకులు, కార్యకర్తలు బుధవారం వీరవరంలో తోట నరసింహం, ఆయన తనయుడు తోట రాంజీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ, బేరి బాబ్జీ, అరబోలు వాసు, ఎంపీటీసీ కొరిపల్లి చందు, మంజురపు బాబ్జీ, కొరిపల్లి బుజ్జి, గుండె సూర్యకాంతం, కొరిపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

జగ్గంపేట: మండలంలోని రామవరం గ్రామానికి చెందిన సుమారు 50 మంది బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్ సీపీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కొండేపూడి కిషోర్, ర్యాలి బాబూరావు తదితరులు పార్టీలోకి చేరిన వారిలో ఉన్నారు. అలాగే గ్రామ మాజీ సర్పంచ్ చొప్పర్ల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చొప్పర్ల సూర్య చక్రం, వార్డు సభ్యులు కొండేపూడి శ్రీను, తదితరులు తోట నరసింహానికి మద్దతు తెలిపారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకూ మేలు

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం సతీమణి తోట వాణి
- తంటికొండలో ఎన్నికల ప్రచారం

గోకవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకూ మేలు జరిగిందని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సతీమణి తోట వాణి అన్నారు. మండలంలోని తంటికొండలో బుధవారం కోడలు శ్రీనిధి, పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ మరిన్ని పథకాలు అమలు కావాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తన భర్త తోట నరసింహాన్ని ఎమ్మెల్యేగా, చలమలశెట్టి సునీల్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. పార్టీ నాయకుడు సుంకర వీరబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి రాంబాబు(రెడ్డి), వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి, బద్దిరెడ్డి అప్పన్నదొర, సమ్మెటి నాని, బండారు రాజా, సోషల్ మీడియా కో కన్వీనర్ ఇ.కిరణ్ పాల్గొన్నారు.


తంటికొండ ఎన్నికల ప్రచారంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న తోట వాణి

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

కిర్లంపూడి: మన బడి నాడు–నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ అన్నారు. మండలంలోని రామకృష్ణాపురంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహాన్ని, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ, నాయకులు చిత్ర నాగేశ్వరరావు, చిలకమర్తి బాబీ, వనపర్తి వెంకట రమణ, ఉరదాసు రాజు, కూటూరి పోలారావు, చిలకమర్తి గోవిందు, బిల్లా సూర్యానారాయణ పాల్గొన్నారు.


రామకృష్ణాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట రాంజీ

నేడు శంకర్‌మల్లిక్ పర్యటన

కోటనందూరు: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్‌మల్లిక్ గురువారం కోటనందూరు మండలంలో పర్యటిస్తారని ఎంపీపీ లగుడు శ్రీనివాసు బుధవారం తెలిపారు. ఎస్సార్‌పేటలో సాయంత్రం 4.30 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించండి

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వెంకటలక్ష్మి
- పి.చామవరంలో ఎన్నికల ప్రచారం

రౌతులపూడి: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వరుపుల వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని పి.చామవరంలో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకురాలు పర్వత జానికీదేవితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. గ్రామంలో మహిళలు, ప్రజలు వరుపుల వెంకటలక్ష్మి, పర్వత జానికీదేవిలకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ యువ నాయకుడు పర్వత వివేక్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, పార్టీ మండల కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, పార్టీ నాయకులు బండారు ఏసుబాబు, గొరకపూడి రాజు, దగ్గుపల్లి సత్తిబాబు, టి.కృష్ణమూర్తి, కామిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పి.చామవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల వెంకటలక్ష్మి

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

- అధికారులకు ఎంపీపీ శ్రీవల్లి ఆదేశం
- గోకవరంలో మండల సమావేశం

గోకవరం: ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సుంకర శ్రీవల్లి అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సుంకర శ్రీవల్లి అధ్యక్షతన జరిగిన సమావేశానికి జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి, విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామానికీ లైన్‌మన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పంచాయతీ నిధులను విడుదల చేయాలని పలువురు సర్పంచులు కోరారు. దీనిపై ఎంపీడీఓ గోవిందు స్పందిస్తూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రస్తుతం వాటిని విడుదల చేయలేమన్నారు. గ్రామాల్లో పశువుల నీటి తొట్టెలను శుభ్రపరిచి పశువులకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుంకర శ్రీవల్లి

క్లుప్తంగా

నేడు పాదాలమ్మతల్లి జాతర

కోటనందూరు: మండలంలోని కాకరాపల్లిలో గురువారం పాదాలమ్మతల్లి జాతర నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్థానిక, పరిసర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.

గౌరంపేటలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్


గౌరంపేటలో జేసీబీతో వ్యర్థాల తొలగింపు

శంఖవరం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు అన్నారు. మండలంలోని గౌరంపేటలో బుధవారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించారు. డ్రైన్లలో పూడిక తీసి బ్లీచింగ్ చల్లారు. వీధుల్లో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏసుబాబు మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రతే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు.

గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాల కవాతు


అల్లిపూడిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

కోటనందూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని తుని రూరల్ సీఐ వీవీఎస్ మూర్తి కోరారు. మండలంలోని అల్లిపూడి, కేఈ చిన్నయ్యపాలెం గ్రామాల్లో బుధవారం కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. సీఐ వీవీఎస్ మూర్తి, ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించి ఎన్నికల నిర్వహణ, ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మూర్తి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అల్లర్లు, గొడవల జోలికి వెళ్లొద్దన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నప్పుడు కేసులు నమోదైతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

రైతులకు మేలు చేసే పార్టీకే ఓట్లు

బీకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు జలగం


సమావేశంలో మాట్లాడుతున్న బీకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు జలగం కుమారస్వామి

ప్రత్తిపాడు: వచ్చే ఎన్నికల్లో రైతులకు మేలు చేసే పార్టీకే ఓట్లు వేస్తామని భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) జాతీయ కార్యవర్గ సభ్యుడు జలగం కుమారస్వామి తెలిపారు. స్థానిక వివేకవర్ధిని ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం బీకేఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ.5 వేలు చొప్పున ఐదెకరాల వరకూ పెట్టుబడి సాయం ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించే పార్టీలకే ఓటు వేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతాంగాన్ని మోసం చేస్తున్నారని కుమారస్వామి ఆరోపించారు. బీకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యల్లపు సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పొలాల్లో విద్యుత్ తీగలు వేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు ఆపై తీగలకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో పామాయిల్, మామిడి, కొబ్బరి తదితర చెట్లను నరికేస్తున్నారని ఆరోపించారు. గత డిసెంబర్ నెలలో ప్రత్తిపాడు మండలం లంపకలోవలో ఆర్.గంగాభవాని అనే రైతు పామాయిల్ చెట్లను నరికేశారని, దీనికి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసంశెట్టి రాజా, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శింగిలిదేవి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు యర్రయ్యపేటలో మంత్రి రాజా ఎన్నికల ప్రచారం

తొండంగి: మండలంలోని యర్రయ్యపేటలో గురువారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ తుని ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు బుధవారం తెలిపారు. మంత్రి రాజా సాయంత్రం 4.30 గంటలకు యర్రయ్యపేట, కొత్తపేట తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముస్లింలకు ముద్రగడ ఇఫ్తార్ విందు


ముద్రగడ నివాసంలో ఇఫ్తార్ విందుకు హాజరై నమాజ్ చేస్తున్న ముస్లింలు

కిర్లంపూడి: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం కాపు ఉద్యమ నేత, వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం కిర్లంపూడిలోని ఆయన స్వగృహంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముద్రగడతో పాటు ఆయన తనయుడు ముద్రగడ గిరిబాబు ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి ఇఫార్ విందుకు ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధించాలని కోరుతూ ముస్లిం మత పెద్దలు నమాజ్ చేశారు.

స్పార్క్ సంస్థకు అభినందనలు


స్పార్క్ ప్రతినిధులను అభినందిస్తున్న దృశ్యం

ఏలేశ్వరం: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు పట్టణానికి చెందిన స్పార్క్ సంస్థ ఎంపిక కావడంతో బుధవారం పలువురు అభినందనలు తెలిపారు. ఇస్రో స్పేస్‌ట్యూటర్ ప్రోగ్రాంకు రాష్ట్రంలో తొలిసారిగా స్పార్క్ సంస్థ ఎంపికైంది. ఈ సందర్భంగా పైల సుభాష్‌చంద్రబోస్ స్పార్క్ సంస్థ చైర్మన్ సాయి సందీప్, రీజినల్ కోఆర్డినేటర్ రవికిరణ్‌ను అభినందించి షీల్డ్ అందజేశారు. ఇస్రోకు స్పార్క్ సంస్థ ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. యువత ఆధునిక సాంకేతిక విద్యపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

జగ్గంపేట: గ్రామ శివారులో వేంచేసిన సత్తెమ్మతల్లి ఆలయం వద్ద బుధవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. స్థానిక, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

రామ భక్తులకు ఘన స్వాగతం

ఏలేశ్వరం: భద్రచలానికి పాదయాత్రగా వెళుతున్న రామభక్తులకు పట్టణంలో బుధవారం ఘన స్వాగతం లభించింది. శ్రీరామనవమి పురస్కరించుకుని ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి శ్రీకృష్ణానందా భక్తమండలి ఆధ్వర్యంలో సుమారు 34 మంది భక్తులు భద్రచలం పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. వీరికి విశ్వహిందూ పరిషత్ సభ్యులు స్థానిక బాలాజీచౌక్ వద్ద ఘనస్వాగతం పలికి శీతల పానీయాలు, పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సభ్యులు కటకం కిరిటి, ఏడీవీ ప్రసాద్, గొల్లపూడి సత్యనారాయణ, అడపా వీరభద్రరావు, ఉడతల రమణారావు, గొల్లపల్లి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామా


ఎస్.అగ్రహారంలో రాజీనామా పత్రాలను చూపిస్తున్న గ్రామ వలంటీర్లు

రౌతులపూడి: మండలంలోని ఎస్.అగ్రహారంలో బుధవారం 11 మంది గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కరోనావంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి సేవలందించిన తమను ప్రతిపక్షాల ఫిర్యాదు మేరకు ఎన్నికల కమిషన్ విధులకు దూరంగా ఉంచడాన్ని నిరసిస్తూ రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందించారు. ప్రభుత్వం వారికి అందించిన స్మార్ట్‌ఫోన్లు, సిమ్‌కార్డులను అధికారులకు అందజేశారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ పునరాలోచించి పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు వీలుగా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మల్లిపాకలో ...

జగ్గంపేట: మండలంలోని మల్లిపాకలో బుధవారం గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో గ్రామ వలంటీర్లు విధులకు దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో మనస్థాపం చెంది రాజీనామా చేసినట్టు తెలిపారు. తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

కిర్లంపూడి: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యాన్‌ను స్థానికులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. సింహాద్రిపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా కొనుగోలు చేసిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని జగపతిగనరం కొత్తపేటలోని ఓ గదిలో నిల్వ చేశాడు. బుధవారం రాత్రి రహస్యంగా మీని వ్యాన్‌లో తరలిస్తుండగా స్థానికులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఎస్సై షేక్ జబీర్ తెలిపారు.